# كشف الشبهات

# ఏకదైవత్వంలో

# సందేహాలు - సమాధానాలు


సంకలనము

షేఖ్ అల్ ఇస్లాం మొహమ్మద్ తమీమీ రహ్మతుల్లాహి అలైహి

S.I.M.B.A.W.TAMIMI

అనువాదం

అబ్దు ర్రబ్

పున: పరిశీలన

షేఖ్ నసీరుద్దీన్

అనంతదయామయుడు కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

## ప్రవక్తలు పంపబడుటకు అసలు కారణము

స్వఛ్ఛంగా ఎటువంటి భాగస్వామ్యం కల్పించకుండా ఒకే అల్లాహ్ ను ఆరాధించుట యే ఏకదైవత్వం ప్రవక్తలందరి మతం ఇదే , అల్లాహ్ కు భాగస్వాములు కల్పించకుండా ఆరాధించమని తెలియజేయుట కొరకే అల్లాహ్ తన ప్రవక్తలను సకల మానవాళి వద్దకు పంపెను.

నూహ్ అలైహిస్సలాం యొక్క సంతతి వారు వద్,సవా,యగూస్,యఊఖ్ మరియు నసర్ అనే పుణ్యపురుషుల విషయంలో మితిమీరుట వలన అల్లాహ్ వారి వద్దకు ప్రప్రధమంగా ప్రవక్త నూహ్ అలైహిస్సలాంను వారికి (ఋజుమార్గము) దైవ మార్గము చూపుట కొరకు పంపెను మరియు చిట్టచివరిగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లంను పంపి ఆయన సమాజం గావిస్తున్న పుణ్యపురుషుల విగ్రహారాధనను అంతమోంబింపజేసెను. అప్పటి ప్రజలు అల్లాహ్ ని ఆరాధించేవారు హజ్ చేసేవారు గాని దానితోపాటు వారు పుణ్యపురుషులను , దైవ దూతలను మసీహ్ అలైహిస్సలాంను మరియం అలైహిస్సలాంను ఇంకా వేరే వారిని అల్లాహ్ కు మరియు తమకు మధ్యవర్తులుగా చేసుకొనే వారు . మేము ఈపుణ్యపురుషుల పిఫారసు ద్వారా అల్లాహ్ సన్నిధానము మరియు ఆయన వద్ద వీరి సిఫారసు పొందుగోరుతున్నాము అని అనే వారు.ఇట్టిపరిస్ధితిలో అల్లాహ్ ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లంను పంపించి ఇబ్రాహీం అలైహిస్సలాం అనుసరించిన ధర్మాన్నే మరల ప్రజలలో వ్యాపింప జేసి సామీప్యము పొందుట ఆధారపడి ఉండుట ఇవన్నీ అల్లాహ్ కే చెందునని స్పష్టము చేసి దైవదూతల పై గాని ప్రవక్తపై గాని ఇటువంటి నమ్మకము లుండ రాదని స్పష్ట పరచెను .

## అల్లాహ్ యే దేవుడు అని సృష్టికర్త అని బహుదైవారాధకులు కూడా నమ్మేడివారు

మక్కా నగరపు బహుదైవారాధకులు అల్లాహ్ యే సృష్టికర్త, పోషకుడని ఆయనే పుట్టించు వాడు, మృత్యువు నిచ్చు వాడని ,ఆయనే సృష్టికి ప్రభువని విశ్వసించే వారు .

భూమ్యాకాశాల మధ్య ఉన్న వారంతా ఆయన దాసులు మరియు ఆయనే అందరికి ఉపాధి కల్పిస్తున్నాడు .

يونس అల్లాహ్ ఈవిధముగా సంబోధించెను. (10:31)

قُلْ مَنْ يَرْزُقُكُمْ مِنَ السَّمَاءِ وَالأَرْضِ أَمَّنْ يَمْلِكُ السَّمْعَ وَالأَبْصَارَ وَمَنْ يُخْرِجُ الحَيَّ مِنَ المَيِّتِ وَيُخْرِجُ المَيِّتَ مِنَ الحَيِّ وَمَنْ يُدَبِّرُ الأَمْرَ فَسَيَقُولُونَ اللهُ فَقُلْ أَفَلَا تَتَّقُونَ(31)

*మీకు ఉపాధి ఎవరు కల్పిస్తున్నారు? మీకు చూపు, వినేశక్తి ఎవరు ప్రసాదించారు? పుట్టించు వాడు, మృత్యువునిచ్చువాడు ఎవరు? విశ్వవ్యవస్థ ఎవరి ఆధీనంలో ఉన్నది అని వారిని ప్రశ్నించినపుడు ఈబహుదైవారాధకులు తప్పక అల్లాహ్ యే అని అంటారు. వారిని ఇలా ప్రశ్నించండి మరి మిమ్మల్ని మీరు (బహుదైవారాధన నుండి) ఎందుకు కాపాడుకోవడం లేదు.*

అల్లాహ్ ఈ విధముగా సంబోధించెను - المومنون: ( 23-84,85,86,87,88,89)

قُلْ لِمَنِ الأَرْضُ وَمَنْ فِيهَا إِنْ كُنْتُمْ تَعْلَمُونَ(84) سَيَقُولُونَ للهِ قُلْ أَفَلَا تَذَكَّرُونَ(85) قُلْ مَنْ رَبُّ السَّمَاوَاتِ السَّبْعِ وَرَبُّ العَرْشِ العَظِيمِ(86) سَيَقُولُونَ للهِ قُلْ أَفَلَا تَتَّقُونَ(87) قُلْ مَنْ بِيَدِهِ مَلَكُوتُ كُلِّ شَيْءٍ وَهُوَ يُجِيرُ وَلَا يُجَارُ عَلَيْهِ إِنْ كُنْتُمْ تَعْلَمُونَ(88) سَيَقُولُونَ للهِ قُلْ فَأَنَّى تُسْحَرُونَ(89)

*నిజముగా మీరు తెలిసినవారైతే ఈ భూమి మరియు దానిపై ఉన్నదంతా ఎవరిది అని ప్రశ్నించినపుడు వారు తప్పక అల్లాహ్అని అంటారు. మరి మీరు ఎందుకు ఆలోచించడం లేదు. వారిని ప్రశ్నించండి సప్త ఆకాశాలకు మరియు అర్ష్ కి అధికారెవరని వారు తప్పక అల్లాహ్అని అంటారు . వారిని ప్రశ్నించండి మరి మీరు ఎందుకు ఆయనకు భయపడటంలేదు? వారిని ప్రశ్నించండి: నిజముగా మీరు తెలిసినవారైతే సకల అధికారాలు ఎవరి ఆధీనంలో ఉన్నాయి ?అందరినీ శరణు ఇచ్చు వాడెవరు? ఆయన నుండి ఎవ్వరూ తమలను కాపాడుకోలేరు ఆయన ఎవరూ అని?వారు తప్పక అల్లాహ్ అని అంటారు . మరి వారిని మీరు మంత్రింప బడ్డారా అని ప్రశ్నించండి .*

వీటన్నిటినీ బహుదైవారాధకులు అంగీకరించే వారు కాని ప్రవక్తలందరు బోధించిన అసలైన ఏకదైవారాధన అంటే ఒకే ఒక అల్లాహ్ నే ఆరాధించుటను నిరాకరించే వారు. అందుచే వారు అవిశ్వాసులు గా పరిగణించబడ్డారు .

కొంతమంది బహుదైవారాధకులు దైవదూతలను ఆరాధించే వారు మరియు మసీహ్ అలైహిస్సలాంను ఆరాధించే వారు ,వారు అల్లాహ్ కు ఆప్తులని వారు అల్లాహ్ వద్ద సిఫారషు చేయగలరని.కాని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇటువంటి బహుదైవారాధనను నిషేధించుటయే గాక వారిని అటువంటి బహుదైవారాధన నుండి కాపాడారు.

అల్లాహ్ ఈ విధముగా సంబోధించెను(72:18) : الجن

وَأَنَّ الْمَسَاجِدَ لِلَّهِ فَلَا تَدْعُوا مَعَ اللَّهِ أَحَدًا(18)

*మస్జిద్లు ఒకే అల్లాహ్ ను ఆరాధించుట కొరకు మాత్రమే , అందు చే అల్లాహ్ తోపాటు వేరే ఎవ్వరినీ వేడుకోకండి.*

అల్లాహ్ ఈ విధముగా సంబోధించెను الرعد (13:14)

لَهُ دَعْوَةُ الحَقِّ وَالَّذِينَ يَدْعُونَ مِنْ دُونِهِ لَا يَسْتَجِيبُونَ لَهُمْ بِشَيْءٍ

*నిశ్చయముగా ఒక్క అల్లాహ్ ను వేడుకొనుటయే సఫలీకృత ఋజుమార్గము కాని వీరు అల్లాహ్ ను కాకుండా వేటినైతే వేడుకుంటున్నారో అవి వారికి ఏవిధమైన సమాధానము ఇవ్వలేవు.*

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం. బహుదైవారాధకులను అల్లాహ్ తోపాటు వేరే ప్వకల్పిత వాటిని వేడుకోవద్దని మొక్కుకోకూడదని సహాయము కోరరాదని , జిబహ్ చేయరాదని మరియు ఇటువంటి ఆరాధనలన్నిటినీ ఏకైక అల్లాహ్ కొరకే ప్రత్యేకించాలని బోధించెను. అల్లాహ్ యే దేవుడు అని సృష్టికర్త అని బహుదైవారాధకులు నమ్మినప్పటికీ వేరే స్వకల్పిత వాటిని వేడుకొనుట వలన ప్రవక్తలను , పుణ్యపురుషులను , దైవదూతలను అల్లాహ్ కి వారికి మధ్యవర్తులని భావించుటవలన వారిని ఖుర్ ఆన్ అవిశ్వాసులు గా పరిగణించినది .

## తౌహీద్ అనే పదము నకు అర్థము

పైన తెలుపబడిన వివరణ ద్వారా ప్రవక్త లందరూ బోధించిన (తౌహీద్ ) ఏకదైవత్వం యొక్క అసలు అర్థం తెలుసుకోగలరు . లాఇలాహ ఇల్లల్లాహ్ యొక్క అసలు అర్థం కూడా ఇదే , దీనిని బహుదైవారాధకులు వ్యతిరేకించారు.

బహుదైవారాధకులు ఇలాహ్ అంటే సృష్టికర్త , పోషకుడు , అధికారి అని తలంచెడివారు కాదు. వారికి అల్లాహ్ యే సృష్టికర్త , పోషకుడు , అధికారి అని తెలుసును. కాని ఇలాహ్

అంటే వారు అల్లాహ్ కు ఆప్తులని , సిఫారసులని మధ్యవర్తులని భావించి స్వకల్పిత విగ్రహాల వైపు మొగ్గే వారు. ఆ స్వకల్పిత విగ్రహాలు దైవదూతలవి , ప్రవక్తలవి పుణ్యపురుషులవి అంతేగాక చెట్లను సమాధులను , జిన్నాతులను ఆరాధించెడి వారు .

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బహుదైవారాధకులకు లాఇలాహ ఇల్లల్లా హ్ (ఏకదైవత్వం) వైపు ఆహ్వానించిరి. లాఇలాహ ఇల్లల్లా హ్ అని పలికినంత మాత్రాన సరిపోదు దాని అర్థం తెలుసుకొని విశ్వసించాలి. లాఇలాహ ఇల్లల్లా హ్ అంటే దైవేతర ఆరాధనలన్నీ విడనాడి ఒక్క అల్లాహ్ నే నూరు శాతం నమ్మి సకల ఆరాధనలు ఏకగ్రీవంగా అల్లాహ్ కొరకే అంకితం చేయాలి అని బహుదైవారాధకులకు తెలుసును. అందు వలననే వారు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం లాఇలాహ ఇల్లల్లా హ్ వైపునకు పిలిచి నపుడు వారు ఇలా జవాబిచ్చారు

أَجَعَلَ الْآلِهَةَ إِلَهًا وَاحِدًا إِنَّ هَذَا لَشَيْءٌ عُجَابٌ(5) ص( 5 : 38 )

*ఏమిటి ఈయన దైవాలన్నిటినీ కలిపి ఒకేదైవం చేశారా ,ఇది చాలా విచిత్రం.*

పై వివరణ ద్వారా లాఇలాహ ఇల్లల్లా హ్ అని నోటితో ఉచ్చరించిన మాత్రమున విశ్వాసులు కాజాలరు, దాని అర్థం పూర్తిగా తెలుసుకొని అల్లాహ్ యే సృష్టికర్త , పోషకుడు , అధికారి అయినపుడు సకల ఆరాధనలకు , వేడుకొనుటకు , పూజలకు కూడా ఆయన ఒక్కడే అర్హుడని విశ్వసించాలి అని స్పష్ట మౌతుంది . లేనిచో అల్లాహ్ కు సాటి కల్పించినవారై బహుదైవారాధకులౌతారు.

النسأ(4:48)

إِنَّ اللهَ لَا يَغْفِرُ أَنْ يُشْرَكَ بِهِ وَيَغْفِرُ مَا دُونَ ذَلِكَ لِمَنْ يَشَاءُ(48)

*అల్లాహ్ బహుదైవారాధనను ఎప్పటికీక్షమించడు . వేరేపాపములను తనిష్టాను సారము క్షమిస్తాడు*

## (తౌహీద్ ) ఏకదైవత్వం వలన లాభములు

ప్రవక్త లందరి ధర్మం (తౌహీద్ ) ఏకదైవత్వం అని అదియే ఇస్లాం అని తెలుసుకుంటే మీరు రెండు శుభాలు పొందగలరు.

## 1. అల్లాహ్ యొక్క కరుణ మరియు దయ పొందే సౌభాగ్యం

(10:58) يونس

قُلْ بِفَضْلِ اللهِ وَبِرَحْمَتِهِ فَبِذَلِكَ فَلْيَفْرَحُوا هُوَ خَيْرٌ مِمَّا يَجْمَعُونَ(58)

*ఇలా తెలుపండి అల్లాహ్ యొక్క కరుణ మరియు దయ పొందే సౌభాగ్యానికి సంతోషించండి . వీటిని పొందుట యే వాస్తవానికి నిజమైన సాఫల్యం. వీరు జమచేసుకుంటున్న దాని కంటే ఎంతో ఉత్తమమైనది.*

## 2. అల్లాహ్ యెడల భయ భక్తులు కలిగి ఉండుట

అల్లాహ్ ఎడల భయ-భక్తులు అధికమగును మరియు సాఫల్యం పొందేకొరకు కృషి అభివృద్ధి చెందును.కొన్ని సందర్భాలలో మానవుని నోటినుండి వెలువడిన ఒక పలుకు అతనిని అవిశ్వాసి చేసిపేయును. కొన్ని సందర్భాలలో ఆపలుకు అజ్ఞానంతో పలికి నప్పటికీ అతడు ఆ తప్పు నుండి విముక్తికాజాలడు. కాని బహుదైవారాధకుల విశ్వాసమున్నట్లుగా ఆ పలుకుల ద్వారా అల్లాహ్ కు ఆప్తులౌతాము అనుకున్నయెడల - ఈ విషయంలో ప్రత్యే కంగా ప్రవక్త మూసా అలైహిస్సలాం ను అనుచరులు జ్ఞానము మరియు విశ్వాసము ఉండి కూడా మూసా అలైహిస్సలాం ను ఇలా కోరిన విషయాన్ని గుర్తుంచు కోవాలి الاعراف 7 138)

قَالُوا يَا مُوسَى اجْعَلْ لَنَا إِلَهًا كَمَا لَهُمْ آلِهَةٌ قَالَ إِنَّكُمْ قَوْمٌ تَجْهَلُونَ(138)

*ఓ! మూసా ! మా కొరకు కూడా ఒక విగ్రహాన్ని సమకూర్చు , వారికి ఉన్న విధంగా.*

## ప్రవక్తలకు శత్రువులు

అల్లాహ్ ప్రవక్త లను (తౌహీద్ ) ఏకదైవత్వం బోధించుటకు పంపినప్పుడల్లా వారు శత్రుత్వానికి గురి ఐనారు

(6:112)الأنعام

وَكَذَلِكَ جَعَلْنَا لِكُلِّ نَبِيٍّ عَدُوًّا شَيَاطِينَ الإِنْسِ وَالجِنِّ يُوحِي بَعْضُهُمْ إِلَى بَعْضٍ زُخْرُفَ القَوْلِ غُرُورًا وَلَوْ شَاءَ رَبُّكَ مَا فَعَلُوهُ فَذَرْهُمْ وَمَا يَفْتَرُونَ(112)

*మేము ప్రతి మానవులలోని షైతానులను మరియు జిన్నులలోని షైతానులను ప్రతి ప్రవక్తకు శత్రువులు గా చేశాము వారు సొంపైన మోసపూరిత మాటలతో ప్రజలను వంచించేవారు.*

వీరు వాస్తవంగా జ్ఞానవంతులైతే తప్పక వాస్తవాన్ని గ్రహించగలరు

( 83 : 40:)غافر

فَلَمَّا جَاءَتْهُمْ رُسُلُهُمْ بِالبَيِّنَاتِ فَرِحُوا بِمَا عِنْدَهُمْ مِنَ العِلْمِ وَحَاقَ بِهِمْ مَا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ(83)

*.వారి ప్రవక్తలు వారి వద్దకు సూచనలు తెచ్చినపుడు వారు తమజ్ఞానంతో ఉప్పొంగి పోయారు,*

## ఇస్లాంయొక్క జ్ఞానం తప్పనిసరిగా పొంది యుండవలెను

ఇక ఇస్లాంయొక్క శత్రువులు వాస్తవం తెలిసి కూడా ఇస్లాంకు భిన్నానికి పాల్పడుతున్నపుడు మీరు వారి మోసంనుండి తమ్ము తాము కాపాడుకునే టంతటి జ్ఞానాన్ని తప్పక పొంది ఉండవలెను.

ఎందు కంటే వారి గురువు షైతాను అల్లాహ్ తో ఇలా పలికెను.

( 7:17 -16 ) الاعراف

لَأَقْعُدَنَّ لَهُمْ صِرَاطَكَ المُسْتَقِيمَ(16) ثُمَّ لَآتِيَنَّهُمْ مِنْ بَيْنِ أَيْدِيهِمْ وَمِنْ خَلْفِهِمْ وَعَنْ أَيْمَانِهِمْ وَعَنْ شَمَائِلِهِمْ وَلَا تَجِدُ أَكْثَرَهُمْ شَاكِرِينَ(17

*నేను నీయొక్క ఋజు మార్గం పై కూర్చుని వారిని అన్ని విధాలుగా మార్గభ్రష్టతకు గురి చేయుదును మరియు నీవు అధిక మానవాళిని కృతజ్ఞులుగా పొందజాలవు*

కాని మీరు అల్లాహ్ పై నమ్మకం ఉంచి , అల్లాహ్ యొక్క సూచనలు మరియు ఆయత్ లను నమ్మి జీవించిన ఎడల మీరు భయపడవలసిన అవసరం లేదు.

( 4:76 )إِنَّ كَيْدَ الشَّيْطَانِ كَانَ ضَعِيفًا(76) النسأ

*నిశ్చయముగా షైతాను యొక్క సాకులు బలహీనమైనవి.*

వాస్తవానికి అల్లాహ్ యొక్క దాసుడు అవిశ్వాసులందరి కంటే ఉత్తముడు.

అల్లాహ్ ఖుర్ఆన్ లో ఇలా సంబోధించెను

173 ( 37: الصافات :

وَإِنَّ جُنْدَنَا لَهُمُ الغَالِبُونَ(173)

*నిశ్చయముగా మాదాసులే ( అల్లాహ్ దాసులే ) సార్ధకత పొందుతారు*

అంటే అల్లాహ్ దాసులు సకల మానవాళి కొరకు అల్లాహ్ పంపిన కరుణ చివరి దైవవాణి **ఖుర్ఆన్** ని నమ్మి దానిని అనుసరిస్తూ కష్టాలను ఎదుర్కొంటూ ఇహ పరలోక సాఫల్యం పొందు తారు.అవిశ్వాసుల అనుమానాలన్నిటికీ ఈ **ఖుర్ఆన్** లో స్పష్టమైన , అంగీకార యోగ్యమైన జవాబు లభిస్తుంది .

الفرقان(25:33)الفرقانوَلَا يَأْتُونَكَ بِمَثَلٍ إِلَّا جِئْنَاكَ بِالحَقِّ وَأَحْسَنَ تَفْسِيرًا

*ఇంకా (ఇందులో ఈ హేతువు కూడా ఉంది)వారు నీ ముందు ఏదైనా వినూత్న విషయాన్ని (వింత ప్రశ్నను) తీసుకొని వచ్చి నప్పుడల్లా దానికి సరియైన జవాబును మేము సకాలంలో నీకు ఇచ్చాము, ఉత్తమమైన రీతిలో విషయాన్ని విస్పష్టం చేశాము. (25-33)*

కొంత మంది ఖుర్ ఆన్ వ్యాఖ్యా వేత్తలు ఈ వాక్యాన్ని ప్రళయదినం వరకూ అపరాధులు రేకెత్తించే సందేహాలకు సమాధానంగా పేర్కొన వచ్చునని తెలిపారు.

## సందేహాలకు సమాధానాలు

బహుదైవారాధకులు వ్యక్తంచేసే కొన్ని అనుమానాలకు స్పష్టమైన జవాబులు ఈ క్రింద పొందు పరచ బడినవి . వాస్తవానికి జ్ఞానవంతులకు ఈజవాబులు తప్పక లాభం చేకూర్చును.

ال عمران (3:7)
هُوَ الَّذِي أَنْزَلَ عَلَيْكَ الكِتَابَ مِنْهُ آيَاتٌ مُحْكَمَاتٌ هُنَّ أُمُّ الكِتَابِ وَأُخَرُ مُتَشَابِهَاتٌ فَأَمَّا الَّذِينَ فِي قُلُوبِهِمْ زَيْغٌ فَيَتَّبِعُونَ مَا تَشَابَهَ مِنْهُ ابْتِغَاءَ الفِتْنَةِ وَابْتِغَاءَ تَأْوِيلِهِ وَمَا يَعْلَمُ تَأْوِيلَهُ إِلَّا اللهُ وَالرَّاسِخُونَ فِي العِلْمِ يَقُولُونَ آمَنَّا بِهِ كُلٌّ مِنْ عِنْدِ رَبِّنَا وَمَا يَذَّكَّرُ إِلَّا أُولُو الأَلْبَابِ(7)

*అల్లాహ్ మీపై పుస్తకాన్ని అవతరింపజేసెను , దానిలో చాలా సూక్తులు స్పష్టం గా విపులీకరించి పేర్కొనబడెను. కొన్ని సూక్తులు విపులీకరించబడలేదు, కొంతమంది ప్రజలను మోసగించుట కొరకు వీటిని ఉపయోగిస్తారు మరియు వాటి భావం కొరకే ఊగిసలాడుతుంటారు . వాస్తవానికి ఆసూక్తుల భావం అల్లాహ్ కే తెలుసును .*

ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఈవిధంగా ఉద్బోధించారు ,

మీరు *విపులీకరించబడని సూక్తుల భావాలకొరకు ఊగిసలాడుతున్న వారిని చూసినపుడు వారి గురించే ఖుర్ ఆన్ లొ తెలుపబడినదని భావించి అటువంటివారికి దూరంగాఉండండి.*

బహుదైవారాధకులు మీతో *ఖుర్ ఆన్ లొ ని ఈసూక్తి గురించి ప్రశ్నించినపుడు*

يونس(10: 62)أَلَا إِنَّ أَوْلِيَاءَ اللهِ لَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ(62)

*వినండి,అల్లాహ్ స్నేహితులకు ఏ విధమైన భయము గాని విచారము గాని కలిగే అవకాశము లేదు.(10-62)*

లేదా అల్లాహ్ వద్ద పుణ్యపురుషుల సిఫారసు వాస్తవము గదా అని లేక ప్రవక్తలు అల్లాహ్ కు ఆప్తులు వారి సిఫారసు పొందగలము అని లేదా వేరే ఏపైనా ప్రవక్త వచనాలు చెప్పి మభ్య పెట్టదలచినపుడు వారికి జవాబు అల్లాహ్ ఖుర్ఆన్ లో ఈవిధముగా సంబోధించెను " ఎవరి మనస్సులో అయితే కపటం ఉన్నదో వారు స్పష్టంగా విపులీకరించబడిన సూక్తులను విడిచి విపులీకరించబడని సూక్తుల *భావాలకొరకు ఊగిసలాడుతుంటారు ."*

(18) هَؤُلَاءِ شُفَعَاؤُنَا عِنْدَ اللهِ (10: 18) يونس

*అల్లాహ్ వద్ద వీరు మాకు సిఫారసు చేయగలరు.*

పైన వివరింప బడిన ఆధారాలు స్పష్టముగా బహుదైవారాధకుల విశ్వాసం సరి కాదని అల్లాహ్ కు భయపడె వారు మరియు అల్లాహ్ దయదలచిన వారు మాత్రమే గ్రహించగలరు. ఈ వాస్తవాన్ని స్వల్పమైనదిగా భావించకండి .

(41 : 35) فصلت

وَمَا يُلَقَّاهَا إِلَّا الَّذِينَ صَبَرُوا وَمَا يُلَقَّاهَا إِلَّا ذُو حَظٍّ عَظِيمٍ

*ఓపిక సహనం గలవారు, అల్లాహ్ దయతలచిన వారు మాత్రమే ఈభాగ్యా న్ని (సఫలీకృతమార్గాన్ని ) పొందగలరు.*

వాస్తవానికి ప్రవక్తలందరూ ఏకదైవారాధననే (తౌహీద్) ఇచ్చిపంపబడ్డారు , కాని బహుదైవారాధకులు విశ్వసించక ప్రజలను మోసపూరిత కథనాలద్వారా మార్గదర్శకత్వంనుండి తప్పిస్తున్నారు . వారు మేము కూడా అల్లాహ్(ఒకే దేవుడ్ని) నే ప్రభువుగా నమ్ముతాము, ప్రవక్తలు. పుణ్యపురుషులు తమంతటతాముగా ఏమీ చేయలేరని కూడా నమ్ముతాము. కాని మేము పాపాత్ములము, పుణ్యపురుషులు అల్లాహ్ కు ఎంతో ఆప్తులు , అందుచే వారి సిఫారసు ద్వారా మేము అల్లాహ్ ను వేడుకొంటున్నాము అంటారు.

వాస్తవానికి ప్రవక్తలు అటువంటివారితోనే ధర్మపోరాటం గావించారు, పూర్వీకులు కూడా పుణ్యపురుషులు తమంతట తాముగా ఏమీ చేయలేరని కూడా నమ్ముతూ వారి సిఫారసు ద్వారా మేము అల్లాహ్ ను వేడుకొంటున్నాము అని పలికెటివారు అని బహుదైవారాధకులకు తెలిపినపుడు, వారు విగ్రహారాధకులు, మీరు పుణ్యపురుషులను

విగ్రహాలతో ఎందుకు పోలుస్తారు అని జవాబిస్తారు. వారు వాస్తవాన్ని గ్రహించడం లేదు ప్రతి బహుదైవారాధకుడు దేవుడు (అల్లాహ్ ) ఒక్కడే అని నమ్ముతాడు గాని బహుదైవారాధకులు విగ్రహరాధనను అవి విగ్రహాలు అని చేసెడి వారు కాదు, వారు పుణ్యపురుషులని తలంచి పూజించే వారు. వారు అవిశ్వాసులు గా పరిగణించబడిరి. అంతే గాక అవిశ్వాసులలో చాలా మంది విగ్రహాలను గాక పుణ్యపురుషులను పూజించే వారు కూడా ఉండిరి.

الاسرا (17:57)
أولَئِكَ الَّذِينَ يَدْعُونَ يَبْتَغُونَ إِلَى رَبِّهِمُ الوَسِيلَةَ أَيُّهُمْ أَقْرَبُ وَيَرْجُونَ رَحْمَتَهُ وَيَخَافُونَ عَذَابَهُ إِنَّ عَذَابَ رَبِّكَ كَانَ مَحْذُورًا(57)

*ఈ ప్రజలు మొరపెట్టుకుంటున్న వారే స్వయంగా తమ ప్రభువు సాన్నిధ్యాన్ని పొందటానికి మార్గాన్ని వెతుకుతున్నారు,ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు.వారు ఆయన కారుణ్యాన్ని ఆశిస్తున్నారు. ఆయన శిక్షకు భయపడుతున్నారు,నిజానికి నీ ప్రభువు శిక్షే భయపడదగినది.(17-57)*

వారు మరియమ్మ కుమారుడు మసీహ్ అలైహిస్సలాం ను కూడా పేడుకొనే వారు వారి గురించి అల్లాహ్ ఈ విధము గా తెలిపెను.

المائدة 76(5:75-76)
مَا المَسِيحُ ابْنُ مَرْيَمَ إِلَّا رَسُولٌ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِ الرُّسُلُ وَأُمُّهُ صِدِّيقَةٌ كَانَا يَأْكُلَانِ الطَّعَامَ انْظُرْ كَيْفَ نُبَيِّنُ لَهُمُ الآيَاتِ ثُمَّ انْظُرْ أَنَّى يُؤْفَكُونَ(75) قُلْ أَتَعْبُدُونَ مِنْ دُونِ اللهِ مَا لَا يَمْلِكُ لَكُمْ ضَرًّا وَلَا نَفْعًا وَاللهُ هُوَ السَّمِيعُ العَلِيمُ(76)

*మరియమ్మ కుమారుడు మసీహ్* అలైహిస్సలాం *కేవలం ఒక ప్రవక్త మాత్రమేఆయనకు ముందు ఎంతోమంది ప్రవక్తలు పంప బడ్డారు. ఆయన తల్లి ఉత్తమ మైన సత్యవంతురాలు , వారిద్దరు భుజించే వారు. మీకు తెలుపబడుతున్న వాస్తవాలను గ్రహించకుండా పెడ ద్రోవ పట్టకండి . ఓ ప్రవక్తా వారితో ఇలా పలకండి ఏమిటి మీరు మన సృష్టి కర్త అల్లాహ్ ను కాకుండా ఏ విధమైన మేలు గాని నష్టం గాని చేయలేని వాటిని ఆరాధిస్తున్నారా . నిశ్చయంగా అల్లాహ్ యే అన్నిటినీ చూచే శక్తి మరియు వినే శక్తి గలవాడు .*

سبا (34: 40-41)

وَيَوْمَ يَحْشُرُهُمْ جَمِيعًا ثُمَّ يَقُولُ لِلْمَلَائِكَةِ أَهَؤُلَاءِ إِيَّاكُمْ كَانُوا يَعْبُدُونَ(40) قَالُوا سُبْحَانَكَ أَنْتَ وَلِيُّنَا مِنْ دُونِهِمْ بَلْ كَانُوا يَعْبُدُونَ الجِنَّ أَكْثَرُهُمْ بِهِمْ مُؤْمِنُونَ(41)

*బహుదైవారాధకులను అల్లాహ్ ప్రళయదినం రోజు హాజరు పరచి దైవదూతలనుద్దేశించి , వీరు మిమ్మల్ని ఆరాదించెడివారా అని ప్రశ్నిస్తే దైవదూతలు జవాబుగా . యా అల్లాహ్ నీవు అతి పవిత్రుడవు వీరితో మాకు ఏ సంబంధమూ లేదు నీవే మా ప్రభువు . వీరు షైతానును పూజించెడి వారు. వారిలో అధిక ప్రజలు షైతాను నే విశ్వసించెడివారు.*

*(5:116) المائدة*

وَإِذْ قَالَ اللهُ يَا عِيسَى ابْنَ مَرْيَمَ أَأَنْتَ قُلْتَ لِلنَّاسِ اتَّخِذُونِي وَأُمِّيَ إِلَهَيْنِ مِنْ دُونِ اللهِ قَالَ سُبْحَانَكَ مَا يَكُونُ لِي أَنْ أَقُولَ مَا لَيْسَ لِي بِحَقٍّ إِنْ كُنْتُ قُلْتُهُ فَقَدْ عَلِمْتَهُ تَعْلَمُ مَا فِي نَفْسِي وَلَا أَعْلَمُ مَا فِي نَفْسِكَ إِنَّكَ أَنْتَ عَلَّامُ الغُيُوبِ(116)

*మీరు ఆరోజును గుర్తుంచు కోండి, అల్లాహ్ ఓ మరియం కుమారుడు ఈసా ను నీవు ప్రజలకు , నిన్ను నీ తల్లిని కూడా అల్లాహ్ తో పాటు ఆరాధించమని బోధించావా అని ప్రశ్నించినపుడు . నీవు అతి పవిత్రుడవు నాకు హక్కు లేని బోధన నేను చేయగలనా ప్రభూ . నిజంగా అలాపలికి ఉంటే నీకు తప్పక తెలిసియుండును . ప్రభూ నీవు నా మనసు లోని ఊహలు కూడా గ్రహించగలవాడవు, నేను మాత్రం నీ ఉద్దేశం తెలియని వాడను . నీవే సకల అగోచర జ్ఞానం గల వాడవు .*

## అల్లాహ్ఏతరులను అర్థించుట అవిశ్వాసము

పైనవివరింపబడినట్లుగా అల్లాహ్ విగ్రహారాధకులను మరియు పుణ్యపురుషులను యాచించే వారినీ అవిశ్వాసులుగా ప్రకటించెను. వారితోనే ప్రవక్తలు ధర్మ పోరాటం గావించిరి.

దీనికి కూడా జవాబుగా బహుదైవారాధకులు , మేము అల్లాహ్ నే యాచిస్తాము , అల్లాహ్ నే ఆరాధిస్తాము

అల్లాహ్ నే నమ్ముతాము కాని పుణ్యపురుషులను అల్లాహ్ కు సిఫారసు చేయమని మాత్రమే కోరుకుంటాము అంతే అంటారు. మునుపటి అవిశ్వాసులు కూడా ఇదేవిధముగా తర్కించెడివారు కాని వారు అవిశ్వాసులుగానే పరిగణించబడ్డారు.

الزمر (39:3)
أَلَا لِلَّهِ الدِّينُ الْخَالِصُ وَالَّذِينَ اتَّخَذُوا مِنْ دُونِهِ أَوْلِيَاءَ مَا نَعْبُدُهُمْ إِلَّا لِيُقَرِّبُونَا
إِلَى اللَّهِ زُلْفَى إِنَّ اللَّهَ يَحْكُمُ بَيْنَهُمْ فِي مَا هُمْ فِيهِ يَخْتَلِفُونَ إِنَّ اللَّهَ لَا يَهْدِي مَنْ
هُوَ كَاذِبٌ كَفَّارٌ(3)

*అల్లాహ్ ని గాక వేరే వారిని ఆప్తులు చేసుకున్న వారు , మేము వారిని ఎందుకు ఆరాధిస్తామంటే వారు మమ్మల్ని అల్లాహ్ కు సమీపింప జేయగలరని అంటారు*

يونس ( 18 : 10)
وَيَعْبُدُونَ مِنْ دُونِ اللَّهِ مَا لَا يَضُرُّهُمْ وَلَا يَنْفَعُهُمْ وَيَقُولُونَ هَؤُلَاءِ شُفَعَاؤُنَا عِنْدَ
اللَّهِ قُلْ أَتُنَبِّئُونَ اللَّهَ بِمَا لَا يَعْلَمُ فِي السَّمَاوَاتِ وَلَا فِي الْأَرْضِ سُبْحَانَهُ وَتَعَالَى
عَمَّا يُشْرِكُونَ(18)

*వీరు అల్లాహ్ వద్ద మాకు సిఫారసులు అని బహుదైవారాధకులు అంటారు .*

బహుదైవారాధకులను ఈ మూడు సందేహాలు విపరీతంగా పీడిస్తుంటాయి. మీరు వీటిని బాగా అర్థంచేసుకోండి వీటిని అల్లాహ్ ఖుర్ ఆన్ లో తేటతెన్నలుగా వివరించివేసెను.

## యాచించుట (అర్థించుట )కూడా ఆరాధనే,

బహుదైవారాధకులు మేము ఒకే అల్లాహ్ ను మాత్రమే ఆరాధిస్తాము అని అంటారు మరియు (వలీలను) పుణ్యపురుషులను యాచించుట వారి పైపు మొగ్గు చూపుట ఆరాధన కాదు అంటారు. వారితో ఇలా అనండి ఏకత్వంతో (భయభక్తులతో) కూడు కున్న ప్రార్థననే అల్లాహ్ మీ పై విధి గావించెను గదా అది ఏమిటో తెలుపండి అతనికి తెలి సి ఉండదు అపుడు మీరే ఈ ఆయత్ చదివి వినిపించండి .

అల్లాహ్ ఖుర్ఆన్ లో ఇలా సంబోధించెను

الاعراف ( 55 : 7 )ادْعُوا رَبَّكُمْ تَضَرُّعًا وَخُفْيَةً إِنَّهُ لَا يُحِبُّ الْمُعْتَدِينَ(55)

*మీ ప్రభువును భయభక్తులతో గోప్యంగా యాచించుతూ వేడుకోండి అల్లాహ్ మితి మీరిన వారిని అసహ్యించుకుంటాడు.*

ఇప్పుడు వారిని ప్రశ్నించండి యాచించుట ఆరాధనేనా కాదా అని అవును యాచించుట వేడుకొనుట రెండూ నిజమైన ప్రార్థనలే అని తప్పక ఒప్పుకొంటారు. వాస్తవానికి యాచించుట వేడుకొనుట అసలైన ప్రార్థనలు . మరి మీరు అల్లాహ్ కు భయపడి, అల్లాహ్ ని యాచిస్తున్నారు మరియు రాత్రింబవళ్ళు వేడుకొంటున్నారు. మరి దానితో బాటు ఏదైనా అవసరానికి ప్రవక్తలను , వలీలను (పుణ్యపురుషుల్ని) కూడా

యాచించడం తో మీరు ఆరాధనలో అల్లాహ్ కు భాగ స్వాములు కల్పించారా లేదా ? వారు తప్పక ఔను అని ఒప్పు కుంటారు.

## ఖుర్బానీ కూడా ఆరాధనయే

فَصَلِّ لِرَبِّكَ وَانْحَرْ(2) الكوثر: (108:2

*తమ ప్రభువు కొరకు మాత్రమే ప్రార్థనను మరియు ఖుర్బానీని ప్రత్యే కించండి.*

ప్రార్ధన మరియు ఖుర్బాని అల్లాహ్ కొరకు చేసినపుడు ప్రార్ధన అగును , వేరేవారి కొరకు చేసినపుడు కూడా ప్రార్ధనే అగును. మరి అది బహుదైవారాధన అగునని గ్రహించండి. మక్కానగరపు అవిశ్వాసులు కూడా అల్లాహ్ ను నమ్ముతూనే , వేరే వాటిని (దైవదూతలను,పుణ్యపురుషులను, విగ్రహాలను ) యాచించెడి వారు మరియు వేరే వాటికి ఖుర్బాని సమర్పించెడి వారు వాటిని నమ్మేటి వారు. మరియు అల్లహ్ యే మా సృష్టికర్త పాలకుడు , పోషకుడు అని కూడా నమ్ముతూ షిఫాఅత్ కొరకు వేరేవాటిని వేడుకొనేవారు అందుకు వారు అవిశ్వాసులుగా పరిగణింపబడ్డారు .

## షిఫాఅత్ వాస్తవము

వారు మీతో ఏమిటి మీరు ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం యొక్క షిఫాఅత్ ను నిరాకరిస్తున్నారా అంటే వారితో ఇలా పలకండి నిరాకరించడం లేదు
మేము ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం యొక్క షిఫాఅత్ ఆశిస్తున్నాము. తాను కోరిన విశ్వాసుల కొరకు అల్లాహ్ ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ని షిఫాఅత్ చేయుట కొరకు నిర్ణయించును

قُلْ لِلَّهِ الشَّفَاعَةُ جَمِيعًا لَهُ مُلْكُ السَّمَاوَاتِ وَالأَرْضِ ثُمَّ إِلَيْهِ تُرْجَعُونَ(44)

(39: 44) *నిశ్చయముగా షిఫాఅత్ సమస్తమూ అల్లాహ్ ఆధీనంలోనే ఉన్నవి.*

ا لبقره( 255 : 2)مَنْ ذَا الَّذِي يَشْفَعُ عِنْدَهُ إِلَّا بِإِذْنِهِ

*ఆయన అనుమతి లేకుండానే ఆయన ముందు ఎవరు షిఫాఅత్ చేయగలరు*

అల్లాహ్ ఎవరి కొరకు అనుమతించునో వారి కొరకే షిఫాఅత్ సంభవము.

وَلَا يَشْفَعُونَ إِلَّا لِمَنِ ارْتَضَى

*ఎవరూ షిఫాఅత్ చేయజాలరు అల్లాహ్ అనుమతించనిదే* (21 : 28 )الانبيأ

అల్లాహ్ ఒక్క ఏకదైవత్వాన్ని మాత్రమే స్వీకరించును .

وَمَنْ يَبْتَغِ غَيْرَ الإِسْلَامِ دِينًا فَلَنْ يُقْبَلَ مِنْهُ وَهُوَ فِي الآخِرَةِ مِنَ الخَاسِرِينَ

*(ఒక్క ఏకదైవత్వం) ఇస్లాం ధర్మంతప్ప వేరే ఏ ధర్మమూ (అల్లాహ్ వద్ద) స్వీకరించబడదు.( 3-85)*

దీనిని బట్టి షిఫాఅత్ అనేది ఒక్క ఏక దైవారాధకులకు మాత్రమే వర్తిస్తుంది.

## షిఫాఅత్ స్వీకరించే అధికారము ఒక్క అల్లాహ్ కే కలదు.

షిఫాఅత్ ఒక్క అల్లాహ్ ఆధీనంలోనే ఉన్నది ,అల్లాహ్ ఎవరి కొరకు అనుమతించునో వారికొరకే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం షిఫాఅత్ చేయగలరు . వాస్తవానికి అల్లాహ్ తనకుసాటి కల్పించని వారి కొరకే షిఫాఅత్ కు అనుమతించును. దీని ద్వారా ఒక్క అల్లహ్ చేతిలోనే షిఫాఅత్ కు పరిమితినిచ్చే అధికారం కలదని స్పష్ట మౌతుంది అందుచే నేను అల్లాహ్ ను ప్రార్థిస్తున్నాను .యా అల్లాహ్ !నన్ను ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం షిఫాఅత్ కు అర్హుణ్ణి చేయుము మరియు అనుమతించుము.ఆమీన్!

ఎవరైనా , అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం కు షిఫాఅత్ చేసే అనుమతి ప్రసాదించాడు , అందుచే ఆయనకు ప్రసాదించబడిన దానినే నేను ఆయనకు అర్థి స్తున్నాను అన్న ఎడల వారికి జవాబు అల్లాహ్, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం కు షిఫాఅత్ చేసే అనుమతి ప్రసాదించాడు గాని అల్లాహ్ ని గాక వేరే ఎవ్వరినీ (షిఫాఅత్ చేయమని నేరుగా ) అర్థిం చరాదని అల్లాహ్ నివారించిన సంగతిని మరచి పోకూడదు.

فَلَا تَدْعُوا مَعَ اللهِ أَحَدًا *అల్లాహ్ తో బాటు వేరే ఎవ్వరినీ అర్థించకండి* (72-18)

మనము అల్లాహ్ ను ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసలం కు మా షిఫాఅత్ చేసే అనుమతి ప్రసాదించామని అర్థిం చిన యెడల అది నిశ్చయముగా పైన తెలిపిన సూక్తికి అనుగుణముగా అమలు జరిపినట్లగును . గాని నేరుగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ను షిఫాఅత్ చేయమని అర్థి స్తే అది పైన తెలిపిన సూక్తికి విరుద్ధమగును.

అంతే గాక సహీ హదీసు ఆధారంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం తో బాటు దైవదూతలు , పుణ్య పురుషులు , చిన్న పిల్లలు కూడా అల్లాహ్ అనుమతితో షిఫాఅత్ చేయగలరు . మనము ఈ హదీసు ఆధారంతో వారు కూడా షిఫాఅత్ చేయగలరు గాబట్టి , వారిని కూడా షిఫా అత్ కొ రకు అర్థిస్తామా ?

ఒకవేళ అర్ధిస్తామూ అన్నయెడల అదియే పుణ్య పురుషులను ఆరాధించుట అగును దానిని అల్లాహ్ ఖుర్ ఆన్ లో విశదీకరించిన ఆజ్ఞకు వ్యతిరేక మగును . ఒకవేళ మీరు అర్ధించము అన్నయెడల ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ను ఆయనకు అనుమతించ బడిన షిఫా అత్ కూడా అర్ధించరాదని స్పష్టమగు చున్నది .

## పుణ్య పురుషులను సహాయము కొరకు అర్ధించుట బహుదైవారాధనయే

ఎవరైనా మేము అల్లాహ్ కు ఎట్టి పరిస్థితిలోనూ (భాగస్వాములు కల్పించము) సాటి కల్పించము గాని పుణ్య పురుషులను సహాయము కొరకు వేడుకొనుట సాటి కల్పించుట కాదు అని పలికిన యెడల,వా రికి జవాబు గా , మీరు అల్లాహ్ కు భాగస్వాములు కల్పించుటను అన్నిటి కంటే ఘోరమైన పాపము అని విశ్వసిస్తారా మరియు అల్లాహ్ కు భాగస్వాములు కల్పించుటను అల్లాహ్ ఎప్పటికీ క్షమించడని విశ్వసిస్తారా , నిజంగా విశ్వసిస్తే మరి షిర్క్ ఎందుకు అంత ఘోరాతి ఘోరమైన పాపముగా పరిగణింప బడినది . వారి వద్ద దానికి జవాబు పొందలేరు. మరి మీరు షిర్క్ యొక్క అర్ధమే తెలుసుకో లేకపోయారు మరి మీరు షిర్క్ (బహు దైవారాధనకు) అతీతం గా ఉన్నారని ఎలా అనుకుంటున్నారు. అల్లాహ్ నిషేదించిన దానిని అల్లాహ్ వివరించకుండా వదలి వేశాడనుకుంటున్నారా. ఒక వేళ వారు షిర్క్ అంటే విగ్రహాలను ఆరాధించుట మాత్రమే పుణ్య పురుషుల సమాధులను ఆరాధించుట షిర్క్ కాదు అంటే . మక్కా నగరపు బహు దైవారాధకులు ఆరాధించే విగ్రహాలను వారు ఎప్పటికీ సృష్టికర్త అని నమ్మే వారు కాదు.

ఒక వేళ వారు షిర్క్ అంటే విగ్రహాలను ఆరాధించుట , వేడుకొనుట , వాటి కొరకు ఖుర్బానీ చేయుట మరియు అవి తమ శుభము ద్వారా మా కష్టాలను దూరం చేస్తారు అని అనుకుంటే మీరు చేసేది కూడా అదేగదా . ఇంకా వారు, కాదు షిర్క్ అంటే విగ్రహాలను ఆరాధించుటమాత్రమే అంటే వారిని అడగండి షిర్క్ అంటే ఏమిటి ? షిర్క్ అంటే విగ్రహాలను ఆరాధించుట మాత్రమే అని అనుకుంటే అది అతి పెద్ద పొరపాటు.

ఖుర్ ఆన్ లో దైవదూతలను , ఈసా అలైహిస్సలాంని , పుణ్యపురుషులను అర్ధించే వారినందరినీ అవిశ్వాసులుగా పేర్కొనబడినది.

## షిర్క్ యొక్క అర్ధము

అల్లాహ్ తో పాటు పుణ్యపురుషులను అర్థించుటయే షిర్క్ అని స్పష్టమౌతుంది . ఈ విషయాన్ని ఈవిధముగా అర్థం చేసుకోవచ్చు , వారిని అడగండి షిర్క్అంటే ఏమిటని . అతను, అల్లాహ్ ను తప్ప ఎవ్వరినీ ఆరాధించను అంటే , మరి ఒక్క అల్లాహ్ ను ఆరాధించుట అంటే ఏమిటని అడగండి . ఒక వేళ అతను ఖుర్ ఆన్ మరియు హదీస్ ప్రకారం విశదీకరిస్తే సరి లేక తనకు తెలియదు అంటే , వారిని అడగండి మీకు తెలియని విషయాన్ని ఎలా ధృవీకరిస్తున్నారు.

ఒక వేళ అతను తప్పు అర్థం తెలిపిన చో అతనికి షిర్క్ గురించి ఖుర్ ఆన్ లో ఉన్న ఆయతులు (సూక్తులు) చదివి వినిపించండి మరియు వారికి తెలుపండి ఆ పనులే ఇప్పుడు కూడా జరిగేవి. ఒకే ఒక్క ఆరాధ్య దైవం అల్లాహ్ ను ఆరాధించుటయే బహు దైవారాధకులకు నచ్చని పని.

( 38-5) أَجَعَلَ الْآلِهَةَ إِلَٰهًا وَاحِدًا إِنَّ هَٰذَا لَشَيْءٌ عُجَابٌ

*ఏమిటీ ఇతను అన్ని దైవాలను ఒకే దైవం చేశాడా ఇది విచిత్రం గా ఉందే.*

## అల్లాహ్ ను సృష్టి కర్తగా నమ్ముట మరియు ఏక దైవారాధనను తిరస్కరించుట

ఇప్పటి బహుదైవారాధకులు దేనినైతే నమ్ముకున్నారో ఆ షిర్క్ (బహుదైవారాధన) ను రద్దు చేయుట కొరకే ఖుర్ ఆన్ అవతరింప బడినది మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం అప్పటి వారితో యుద్ధము సలపెను.

## రెండు కారణములు గా అజ్ఞాన కాలపు బహుదైవారాధన ఇప్పటి బహుదైవారాధన కంటే అల్ప మైనది .

1. పూర్వ పు అవిశ్వాసులు సుఖం గా ఉన్నపుడు మాత్రమే దైవ దూతలను , పుణ్య పురుషులను మరియు విగ్రహాలను ఆరాధించే వారు మరియు అల్లాహ్ కు భాగస్వాములుగా చేసే వారు గాని కష్టాలు సంభవిస్తే అన్నిటినీ విడిచి ఒక్క అల్లాహ్ నే అర్థించే వారు.

وَإِذَا مَسَّكُمُ الضُّرُّ فِي الْبَحْرِ ضَلَّ مَنْ تَدْعُونَ إِلَّا إِيَّاهُ فَلَمَّا نَجَّاكُمْ إِلَى الْبَرِّ أَعْرَضْتُمْ وَكَانَ الإِنْسَانُ كَفُورًا (17- 67)

మీరు సముద్రంలో ప్రయాణిస్తున్నపుడు మీకేమైనా ఆపద కలిగితే మీరు ఆరాధించే అల్లాయేతరులన్నిటినీ మరిచి పోయి అల్లాహ్ నే అర్థిస్తారు . మరి అల్లాహ్ మిమ్మల్ని ఆ ఆపద నుండి కాపాడి ఒడ్డుకు చేర్చితే మీరు మరలి పోతారు , మానవుడు చాలా కృతఘ్నుడు

قُلْ أَرَأَيْتَكُمْ إِنْ أَتَاكُمْ عَذَابُ اللهِ أَوْ أَتَتْكُمُ السَّاعَةُ أَغَيْرَ اللهِ تَدْعُونَ إِنْ كُنْتُمْ صَادِقِينَ(40) بَلْ إِيَّاهُ تَدْعُونَ فَيَكْشِفُ مَا تَدْعُونَ إِلَيْهِ إِنْ شَاءَ وَتَنْسَوْنَ مَا تُشْرِكُونَ(41) ( 6 40 & 41 )

(ఓ ప్రవక్తా వారిని ఇలా ప్రశ్నించండి) ఒక వేళ మీరు సత్యవంతులే అయితే మీ పై అల్లాహ్ యొక్క ఏదైనా ఆపద వచ్చి పడినయెడల లేదా ప్రళయ దినమే ఆసన్నమైన యెడల మీరు అల్లహ్ ను గాక వేరే వాటిని అర్థిస్తారా తెలుపండి . నిశ్చయము గా ఒక్క అల్లాహ్ నే అర్థిస్తారు మరియు అల్లహ్ తన నిర్ణయాను సారంగా ఆ ఆపదను తొలగించిన సమయంలో మాత్ర మే మీరు అల్లహ్ కు భాగస్వాములు కల్పించిన వాటిని మరచి పోతారు .

وَإِذَا مَسَّ الإِنْسَانَ ضُرٌّ دَعَا رَبَّهُ مُنِيبًا إِلَيْهِ ثُمَّ إِذَا خَوَّلَهُ نِعْمَةً مِنْهُ نَسِيَ مَا كَانَ يَدْعُو إِلَيْهِ مِنْ قَبْلُ وَجَعَلَ للهِ أَنْدَادًا لِيُضِلَّ عَنْ سَبِيلِهِ قُلْ تَمَتَّعْ بِكُفْرِكَ قَلِيلًا إِنَّكَ مِنْ أَصْحَابِ النَّارِ (39-8)

మానవుడు ఆపదలకు గురి అయినపుడు మనస్పూర్తిగా తన ప్రభువునే అర్థిస్తాడు , గాని అతడు తన ప్రభువుచే నొసంగబడినపుడు తను గురి అయిన ఆపదలను తన ప్రభువును అర్థించుకున్న విషయాలను మరిచి ఇతరులను అల్లహ్ కు భాగస్వాములుగా కల్పించి మార్గభ్రష్టతకు లోనై ఇతరులను కూడా ఋజు మార్గమునుండి తప్పిస్తాడు.

وَإِذَا غَشِيَهُمْ مَوْجٌ كَالظُّلَلِ دَعَوُا اللهَ مُخْلِصِينَ لَهُ الدِّينَ فَلَمَّا نَجَّاهُمْ إِلَى الْبَرِّ فَمِنْهُمْ مُقْتَصِدٌ وَمَا يَجْحَدُ بِآيَاتِنَا إِلَّا كُلُّ خَتَّارٍ كَفُورٍ (31 -32)

*వారి పై సముద్రం లో కెరటాలు కప్పకొని వచ్చి నపుడు చిత్తశుద్ధి తో అల్లాహ్ నే ఏకాగ్రతతో ఆరాధించి మరీ వేడు కుంటారు.*

పైన వివరము ఆధారంగా , వాస్త వానికి మక్కానగరపు బహుదైవారాధకులు తమ సుఖ సమయములందు మాత్రమే అల్లాహ్ యేతరులను వేడుకొనే వారు కాని కష్ట సమయములందు అన్నిటినీ వదలి అన్నీ మరచి ఏకాగ్రతతో అల్లాహ్ నే వేడుకొనే వారు . దీనితో జ్ఞానము పొందగలిగే వారికి ఈ కాలపు ముష్రికుల షిర్క్ మరియు నాటి ముష్రికుల షిర్క్ లో ఉన్న భేదము స్పష్ట మౌతుంది .

2. పూర్వ కాలంలో అల్లాహ్ తో పాటు పుణ్య పురుషులను అర్ధించే వారు కాని ప్రస్తుత కాలం లో భయంకర పాపాలకు పాల్పడే వారు కూడా అర్ధించబడు తున్నారు. వాస్తవానికి పుణ్య పురుషులను అర్ధించడం పొరపాటు కాని తెలిసి కూడా పాపాత్ము లను అర్ధించుట విచిత్రం .

పూర్వ కాలపు బహు దైవారాధకులు ప్రస్తుత కాలపు బహు దైవారాధకుల కంటే తెలివి గలవారని అర్ధమౌతున్నప్పటికీ ప్రస్తుత కాలపు బహు దైవారాధకులు వేరే విధమైన అనుమానాలు రేకెత్తిస్తారు.

## అవిశ్వాసం యొక్క అర్ధము

ప్రస్తుత కాలపు బహు దైవారాధకులు ఏమంటారంటే , ఏ బహు దైవారాధకుల గురించి ఖుర ఆన్ లో వివరించ బడినదో వారు లా ఇలాహ ఇల్లల్లాహ్ సాక్ష్యం పలకలేదు , ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం ను విశ్వసించలేదు , ప్రళయదినమును తిరస్కరించే వారు మరియు ఖుర ఆన్ ను తిరస్కరించి మంత్రాలు అనే వారు. కాని మేము లా ఇలాహ ఇల్లల్లాహ్ , మొహమ్మద్ రసూలల్లాహ్ సాక్ష్యం పలికాము , ఖుర ఆన్ ను విశ్వసించాము , ప్రళయదినమును విశ్వసించాము . సలాహ్ ను పాటిస్తాము , ఉపవాసం ఉంటాము మరి మమ్ములను ఆ బహు దైవారాధకులతో ఎందుకు పోలుస్తారు. దాని జవాబు మతగురువులు ఏకగ్రీవంగా ఈవిధముగా తెలిపారు, ఎవరైనా ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం ను ఏ ఒక్క విషయంలో వ్యతిరేకించినా అతను మిగిలిన విషయములన్నిటినీ అంగీకరించినప్పటికీ అతడు అవిశ్వాసిగా పరిగణింప బడతాడు. అదే విధము గా ఖుర్ ఆన్ లోని కొన్నిటిని అంగీకరించి కొన్నిటిని

నిరాకరించిన యెడల అతడు అవిశ్వాసిగా పరిగణింప బడతాడు. ఉదాహరణకు ఏక దైవారాధనను అంగీకరించి సలాహ్ ను నిరాకరించిన యెడల లేదా ఏక దైవారాధనను, సలాహ్ ను అంగీకరించి జకాత్ ను నిరాకరించిన యెడల అలాగే అన్ని విధులను అంగీకరించి హజ్ ను నిరాకరించిన యెడల అలాగే అన్ని విధులను అంగీకరించి ప్రళయ దినమును నిరాకరించిన యెడల అతడు అవిశ్వాసిగా పరిగణింప బడతాడు.

إِنَّ الَّذِينَ يَكْفُرُونَ بِاللهِ وَرُسُلِهِ وَيُرِيدُونَ أَنْ يُفَرِّقُوا بَيْنَ اللهِ وَرُسُلِهِ وَيَقُولُونَ نُؤْمِنُ بِبَعْضٍ وَنَكْفُرُ بِبَعْضٍ وَيُرِيدُونَ أَنْ يَتَّخِذُوا بَيْنَ ذَلِكَ سَبِيلًا(150) أُولَئِكَ هُمُ الكَافِرُونَ حَقًّا وَأَعْتَدْنَا لِلْكَافِرِينَ عَذَابًا مُهِينًا(151)

*ఎవరైతే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తలను నిరాకరిస్తారో , అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తల మధ్య భేదభావం చూపుతారో , మేము కొందరిని విశ్వసిస్తాము మరి కొందరిని విశ్వసించము అనే వారు అవిశ్వాస విశ్వాసాలకు మధ్యరికాన్ని కని పెట్టే వారే అసలైన అవిశ్వాసులు. (4-150 , 151)*

అల్లాహ్, ఎవరైతే కొన్నిటిని విశ్వసిస్తాము కొన్నిటిని విశ్వసించము అన్న వారిని అవిశ్వాసులని స్పష్టముగా పై వాక్యములలో తెలియ జేసెను కాబట్టి బహుదైవారాధకుల సాకులు నిరాధారమని ఋజువగుచున్నది.

మరొక జవాబు ఎవరైనా అన్ని విషయాలలో ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం ని విశ్వసించి మరియు సలాహ్ ను తిరస్కరించిన యెడల అతడు అవిశ్వాసిగా పరిగణింప బడతాడు. అదేవిధముగా ఎవరైనా అన్ని విధులను విశ్వసించి ప్రళయ దినమును నిరాకరించిన యెడల అతడు అవిశ్వాసిగా పరిగణింప బడతాడు. అదేవిధముగా అన్ని విధులను విశ్వసించి రంజాన్ మాసపు ఉపవాసములను నిరాకరించిన యెడల అతడు అవిశ్వాసిగా పరిగణింప బడతాడు. ఏక దైవారాధన యే ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం తెచ్చిన అతి ముఖ్యమైన విధి , ఏక దైవారాధన యొక్క ప్రాముఖ్యత, సలాహ్, జకాత్, ఉపవాసము మరియు హజ్ కంటే ఎంతో ఎక్కువ ప్రాముఖ్యత గలది. గమనించదగిన విషయం ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం తెచ్చిన విధులలో ఏ ఒక్కటి విశ్వసించక పోయినా

అవిశ్వాసిగా పరిగణింప బడతాడు కాని ప్రవక్తలందరికీ ఇచ్చి పంపబడిన అతి ముఖ్యమైన విధిని నిరాకరించి విశ్వాసిగా మిగిలి ఉంటాడా ?

మరొక జవాబు బనూ హునైఫా వారు ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం పై విశ్వసించారు మరియు లా ఇలాహ ఇల్లల్లాహ్ మొహమ్మద్ రసూలుల్లాహ్ సాక్ష్యం పలికారు మరియు అజాన్ పలికే వారు మరియు సలాహ్ చేసే వారు మరి వారితో సహాబాల యుద్ధం ఎందుకు జరిగింది . దాని జవాబుగా బనూ హునైఫా వారు ముసైలమా కజ్జాబ్ ని ప్రవక్త అనే వారు . మరి ఆలోచించండి బనూ హునైఫా వారు ఒక వ్యక్తిని ప్రవక్త అనేసరికి వారు విశ్వసించినది , సలాహ్ మరియు ఉపవాసములు ఏమీ చెల్ల లేదు మరియు అవిశ్వాసులుగా పరిగణింప బడ్డారు. మరి ఎవరినైనా ఆరాధించడం లేదా అర్ధించడం ద్వారా ( అంటే సూర్యచంద్రాలను, యూసుఫ్ లేక వేరే ఎవరి నైనా అర్ధించ వచ్చని నమ్ముట ద్వారా ) వారిని అల్లాహ్ కు భాగస్వాములు గా చేయుట కాదా మరి వారు ఎలా విశ్వాసులు గానే ఉంటారు ?

మరొక జవాబు అలీ రజిఅల్లాహు అన్హు ఎవరి నైతే హతమార్చారో వారు కూడా విశ్వాసులం అనే వారు మరియు అలీ రజిఅల్లాహు అన్హు యొక్క సహచరులు మరియు సహాబాల వద్ద విద్య నభ్యసించారు, కాని వారు అలీ రజిఅల్లాహు అన్హును ఆరాధించవచ్చు అనుకోవడంతో (సూర్యచంద్రాలను , యూసుఫ్ లేక వేరే ఎవరి నైనా ఆరాధించ వచ్చని నమ్మిన విధంగా ) వారు అవిశ్వాసులని ఏకగ్రీవంగా నిర్ణయించి వారిని హతమార్చడం జరిగింది . ఇప్పుడు ఆలోచించండి అలీ రజిఅల్లాహు అన్హు గురించి ఆవిధముగా విశ్వసించుట వలన అవిశ్వాసిగా పరిగణింప బడినపుడు , ఇక తాజ్ , యూసుఫ్ , సూర్యచంద్రాలను మరియు ఇతరుల గురించి ఆవిధముగా విశ్వసించుట వలన అవిశ్వాసి కాకుండా ఉంటాడా ?

## చట్టాన్ని వ్యతిరేకించుట వలన ఆసన్నమయ్యే పరిణామములు

మరొక జవాబు బనూ ఉబైల్ లల్ ఖిదాహ్ రాజులు అబ్బాసీయుల కాలంలో ఈజిప్టు ప్రాంతములను పరిపాలించెడి వారు , వారు లా ఇలాహ ఇల్లల్లాహ్ మొహమ్మద్ రసూలల్లాహ్ సాక్ష్యం పలికెడి వారు , ముస్లింలమని చెప్ప కొనెడి వారు జుమాహ్ మరియు జమాత్ తో సలాహ్ పాటించెడి వారు గాని ఇస్లామీయ చట్టంలోని కొన్నిటిని తిరస్కరించుటవలన ( అవి షిర్క్ కంటే చిన్న సమశ్యలైనప్పటికీ ) ఏకగ్రీవంగా వారిని

అవిశ్వాసులుగా పరిగణించి వారి రాజ్యములకు ఆ పరిపాలకులనుండి స్వాతంత్ర్యము కల్పించబడెను .

మరొక జవాబు ఒక వేళ మునుపటి ప్రజలు బహు దైవారాధన , ప్రవక్తను నిరాకరించుట ,ఖుర్ ఆన్ ని నిరాకరించుట మరియు ప్రళయ దినమును నిరాకరించుట అన్నీ వారిలో ఇమిడి ఉండెను అందుచే వారు అవిశ్వాసులుగా పరిగణింప బడిరి అనుకుంటే . మరి ముర్తద్ గురించి తెలుప బడిన వాక్యములు మరియు ధర్మ వేత్తల వివరణల గురించి ఏమిటి ? ముర్తద్ అంటే విశ్వసించి తిరిగి అవిశ్వాసానికి పాల్పడుట . మరి ముర్తద్ గురించి ఎన్నో వివరణలు తెలుప బడినవి ఉదాహరణకు హృదయ పూర్వకముగా కాక నోటితో ఏదైనా పలుకుట లేక అట్టహాసంగా నోటితో ఏదైనా పలుకుట .

(يَحْلِفُونَ بِاللهِ مَا قَالُوا وَلَقَدْ قَالُوا كَلِمَةَ الْكُفْرِ وَكَفَرُوا بَعْدَ إِسْلَامِهِمْ 74

*కపటులు ప్రమాణాలు చేసి మరీ , మేము అలా పలుక లేదు అంటారు గాని వారు అవిశ్వాసపు పలుకులు పలికారు. వారు విశ్వసించిన తరువాత తిరిగి అవిశ్వాసానికి పాల్ప డ్డారు. (9 - 74)*

పై వాక్యములో అల్లాహ్ , ఒక్క వాక్కు కారణం గా వారిని అవిశ్వాసిగా పేర్కొనెను , కాని వారు ప్రవక్త కాలంలో ఉన్నారు , ధర్మ యుద్ధంలో పాల్గొన్నారు , సలాహ్ పాటించే వారు,జకాత్ చెల్లించే వారు హజ్ చేసే వారు మరియు షహాదతైన్ చదివేవారు.

قُلْ أَبِاللهِ وَآيَاتِهِ وَرَسُولِهِ كُنْتُمْ تَسْتَهْزِئُونَ(65) لَا تَعْتَذِرُوا قَدْ كَفَرْتُمْ بَعْدَ إِيمَانِكُمْ

*(ఓ ! ప్రవక్తా ! వారితో ) పలకండి ! ఏమిటి మీ వేళా కోళం అల్లాహ్ తోనా మరియు అయన ఆయతల తోనా మరియు ఆయన ప్రవక్త తోనా ? ఇక సాకులు చేయకండి మీరు విశ్వసించిన తర్వాత అవిశ్వాసానికి పాల్బడ్డారు (9-65,66)*

పై వాక్యం లో అల్లాహ్ ఎవరి గురించి అయితే విశ్వసించిన తర్వాత అవిశ్వాసానికి పాల్ప డ్డారు అని తెలిపెనో వారు ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం తో బాటు తబూక్ యుద్ధం లో పాల్గొనిరి వారి నోటి నుండి ఈ మాటలు వెలు వడెను , స్వయంగా వారే మేము వేళాకోళానికి అన్నాము అన్నారు.

పై వాక్యం ను కాస్త క్షుణ్ణంగా పరిశీలిస్తే లా ఇలాహ ఇల్లల్లాహ్ సాక్ష్యం పలికిన వారు మరియు సలాహ్ చేసెడి వారు మరియు జకాత్ చెల్లించెడి వారు ఏ విధము గా అవిశ్వాసానికి పాల్ప డ్డారో స్పష్ట మౌతుంది .

మరొక జవాబు బనీ ఇస్రా ఈల్ ఇస్లాం స్వీకరించి జ్ఞానం మరియు భయ భక్తులు కలిగి ఉండి కూడా మూసా అలైహిస్సలాంని ఇలా కోరినారు.

قَالُوا يَا مُوسَى اجْعَلْ لَنَا إِلَهًا كَمَا لَهُمْ آلِهَةٌ قَالَ إِنَّكُمْ قَوْمٌ تَجْهَلُونَ(138)

*ఓ ! మూసా వారి దగ్గర ఉన్న విధంగా మా కొరకు కూడా ఒక విగ్రహాన్ని ఆరాధన కొరకు సమకూర్చు అన్నారు. (7 – 138)*

అంతే గాక కొంత మంది అనుచరులు (సహాబాలు) ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం తో మా కొరకు కూడా జాత్ అన్వాత్ ( బహు దైవారాధకులు ఆరాధించే ఒక చెట్టు పేరు ) సమకూర్చండి అన్నారు.దానికి జవాబు గా ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం ప్రమాణం చేసి మరీ ఈ మీ పలుకులు బనీ ఇస్రా ఈల్ మూసా అలైహిస్సలాం ని మాకొరకు కూడా ఒక విగ్ర హాన్నిఆరాధన కొరకు సమకూర్చు అని పలికినట్లుగా ఉన్నవి అన్నారు .

దీనికి జవాబు గా బహు దైవారాధకులు నిజమే గాని వారిని మూసా అలైహిస్సలాం కాని లేక ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం కాని వారిని అవిశ్వాసులు అన లేదు కదా అంటారు.

బనీ ఇస్రా ఈల్ మూసా అలైహిస్సలాం ని మాకొరకు కూడా ఒక విగ్ర హాన్నిఆరాధన కొరకు సమకూర్చు అని పలికినారు కాని అమలు చేయలేదు . ఇదే విధము గా కొంత మంది అనుచరులు (సహాబాలు) ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం తో మా కొరకు కూడా జాత్ అన్వాత్

( బహు దైవారాధకులు ఆరాధించే ఒక చెట్టు పేరు ) సమకూర్చండి అన్నారు గాని అమలు చేయలేదు.

వాస్తవానికి వారు నివారించ బడ్డారు వారు తమ అజ్ఞానాన్ని తెలుసు కున్నారు . ఒక వేళ వారు ప్రవక్త మాటలను ధిక్కరించి ఉంటే వారు అవిశ్వాసులుగా పరిగణింప బడి ఉండే వారు .

## ధర్మ జ్ఞానమునభ్యసించుట తప్పని సరి

పైన తెలిపిన వచనం ద్వారా ఇంకొక విషయం కూడ గ్రహించ వచ్చును అదేమిటంటే ఒక విద్య గల విశ్వాసి కూడా తనకు వాస్తవం తెలియని కారణంగా బహు దై వారాధనకు పాల్పడ గలడు అందుచే విద్య తో బాటు వాస్తవాలను క్షుణ్ణంగా తెలుసు కొనవలెను. అంతే గాక మనకి తౌహీద్ అంటే తెలుసును అని అను కోవడం కూడా షైతాను మమ్మలని మభ్య పెట్టి నట్లు అర్థం అని గ్రహించ వలెను .

పైన తెలిపిన దాని ప్రకారం ఎవరైన అజ్ఞానంలో అవిశ్వాసపు పలుకులు పలికిన యెడల అతనికి తెలిసిన వెంటనే క్షమాపణ వేడు కుంటే అతను అవిశ్వాసి కాడు. ఇంకొక విషయం కూడా గుర్తుంచు కొనవలెను అతను అవిశ్వాసి కాక పోయి నప్పటికీ అతనిని ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం తన అనుచరులకు చేసి నట్లుగా గట్టిగా హితబోధ చేయ వలెను .

బహు దైవా రాధకుల ఇంకొక అను మానం ఏమిటంటే ఉసామా బిన్ జైద్ రజి అల్లాహు అన్హు ఒకతను లా ఇలాహ ఇల్లల్లాహ్ చదివి నప్పటికీ అతనిని సంహరించారు , దానికి ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం చాలా విచారాన్ని మరియు అయిష్టతను వ్యక్త పరచి ఏమిటి లా ఇలాహ అల్లల్లాహ్ చదివి నప్పటికీ అతనిని సంహరించావా అని ప్రశ్నించారు .

ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం యొక్క హదీసు " లా ఇలాహ ఇల్లల్లాహ్ ను విశ్వసిం చే వరకూ వారితో పోరాడమని నాకు ఆజ్ఞాపించబడినది "

అజ్ఞాన బహు దైవా రాధకులు ఈ హదీసు ఎలా అర్థంచేసు కున్నారంటే లా ఇలాహ ఇల్లల్లాహ్ చదివిన తర్వాత మానవుడు ఏమి చేసినా అతనిని అవిశ్వాసి అన లేము. కాని వారు తెలుసుకో వలసినదేమిటంటే యూదులు కూడా లా ఇలాహ ఇల్లల్లాహ్ చదివెడి వారు కాని వారు విశ్వాసులు గా పరిగణింప బడలేదు బనూ హునైఫా వారు కూడా లా ఇలాహ ఇల్లల్లాహ్ మొహమ్మదుర్రసూలల్లాహ్ యొక్క సాక్షం పలికే వారు , సలాహ్ చేసే వారు ముస్లింలము అనెడి వారు కాని సహాబాలు వారితో ధర్మ యుద్ధం చేశారు మరియు అలీ రజిఅల్లాహు అన్హు ఎవరి నైతే హతమార్చారో వారు కూడా లా ఇలాహ ఇల్లల్లాహ్ మొహమ్మదుర్రసూలుల్లాహ్ యొక్క సాక్షం పలికిన వారే .

వీరు ఎవరైనా లా ఇలాహ ఇల్లల్లాహ్ చదివి నప్పటికీ ప్రళయ దినమును కాని ఏదైన విధిని గానీ నిరాకరి స్తే అవిశ్వాసిగా పరిగణింప బడతారు అని అంగీకరిస్తారు. మరి

ఎవరినైనా లా ఇలాహ ఇల్లల్లాహ్ చదివి నప్పటికీ ఏదైన విధిని నిరాకరిస్తే అతను చదివిన లా ఇలాహ ఇల్లల్లాహ్ అతనిని అవిశ్వాసము నుండి కాపాడ లేనపుడు ప్రవక్త లందరూ తెచ్చిన తౌహీద్ ని నిరాకరిస్తే అతను చదివిన లా ఇలాహ ఇల్లల్లాహ్ అతనిని అవిశ్వాసము నుండి ఎలా కాపాడ గలదు ?

ఉసామా బిన్ జైద్ రజి అల్లాహు అన్హు యొక్క హదీసు ద్వారా బహు దైవారాధకులు భావించిన దానికి జవాబు, ఉసామా బిన్ జైద్ రజి అల్లాహు అన్హు ఒక వ్యక్తిని లా ఇలాహ ఇల్లల్లాహ్ చదివినప్పటికీ హత మార్చడానికి కారణం ఆయన తన ప్రాణాన్ని కాపాడు కొనటం కోసం లా ఇలాహ ఇల్లల్లాహ్ చదివి ఉంటాడు అనుకొన్నారు . కాని ఎవరైనా విశ్వాసాన్ని ప్రకటించినపుడు వారితో యుద్ధం చేయరాదు , విచారణ సలప వలెను.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا ضَرَبْتُمْ فِي سَبِيلِ اللهِ فَتَبَيَّنُوا

*ఓ విశ్వసించిన ప్రజలారా మీరు అల్లాహ్ మార్గములో బయలు దేరి నపుడు విచారణ జరుపు కోండి .( 4 – 94 )*

పై వాక్యము ద్వారా ఎవరైనా విశ్వాసాన్ని ప్రకటించినపుడు వారితో యుద్ధం చేయకుండా విచారణ జరుప కొన వలెనని స్పష్ట మగుచున్నది. విచారణ తరువాత విశ్వాసానికి వ్యతిరేకతను కనుగొన్న యెడల యుద్ధం చేయ వలెను . విశ్వాసాన్ని ప్రకటించిన తరువాత అసలు యుద్ధమే చేయరాదు అనుకుంటే ఇక విచారణ అనే పదమే అవసరముండదు .

ఇదే విధము గా ఈ విషయానికి సంబంధించిన హదీసులన్నిటికీ ఇదే జవాబు వర్తిస్తుంది .అంటే ఎవరైనా విశ్వాసాన్ని ప్రకటించినపుడు వారితో యుద్ధం చేయకుండా విచారణ జరుప కొన వలెనని స్పష్ట మగుచున్నది. విచారణ తరువాత విశ్వాసానికి వ్యతిరేకతను కనుగొన్న యెడల యుద్ధం చేయ వలెను.

దానికి ఆధారం ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం ఉసామా రజి అల్లాహు అన్హు ను లా ఇలాహ ఇల్లల్లాహ్ చదివినప్పటికీ హతమార్చావా అని ప్రశ్నించారు . మరియు ప్రవక్త మొహమ్మద్

సల్లల్లహు అలైహి వసల్లం యొక్క ఈ హదీసు “ లా ఇలాహ ఇల్లల్లాహ్ ను విశ్వసిం చే వరకూ వారితో పోరాడమని నాకు ఆజ్ఞాపించబడినది “ .

అంతే గాక ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం ఖవారిజ్ ల గురించి ఇలా తెలిపిరి వారిని ఎక్కడ దొరికితే అచ్చట హతమార్చండి నాకు వారు దొరికితే ఆద్ తెగ వారి వలే సంహరించెదను అన్నారు . అందరికీ తెలిసిన విషయమే ఖవారిజ్ లు అందరి కంటే ఎక్కువ ఆరాధనలు సలిపెటి వారు , కొంత మంది అనుచరులు వారి సలాహ్ ఖవారిజ్ ల ఆరాధనల ముందు చాలా తక్కువ అని భావించు కొనెడి వారు, ఆ ఖవారిజ్ లు సహాబాల వద్ద విద్యను కూడా అభ్యసించారు మరి వారు విధులను నిరాకరించడం కారణంగా వారు చదివిన లా ఇలాహ ఇల్లల్లాహ్ , వారి అతి ఎక్కువ ఆరాధనలు మరియు విశ్వాసులమని అనుకొనుట వారికి ఏమాత్రమూ లాభదాయకము కాలేదు.

ఇదే విధముగా పైన తెలప బడిన విషయములు, ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం యూదులతో యుద్ధము చేయుట , సహబాలు బనూ హునైఫాతో యుద్ధము చేయుట లాంటివి కూడ పైన తెలుపబడిన అనుమానాలకు జవాబులుగా గ్రహించ వలెను.

## వార్త లను పరిశీలించుట తప్పని సరి

బనూ ముస్తలఖ్ వారు జకాత్ చెల్లించడానికి నిరాకరించినట్లు సందేశము అందినపుడు యుద్ధము చేయదలిచారు అపుడు ఈ క్రింది వాక్యములు అవతరింప బడినవి

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِنْ جَاءَكُمْ فَاسِقٌ بِنَبَأٍ فَتَبَيَّنُوا أَنْ تُصِيبُوا قَوْمًا بِجَهَالَةٍ فَتُصْبِحُوا عَلَى مَا فَعَلْتُمْ نَادِمِينَ(6)

*ఓ విశ్వసించిన ప్రజలారా ఎవరైనా దుర్మార్గులు మీవద్దకు ఏదైనా సందేశము తెస్తే నిజా నిజాలను పరిశీలించుకోండి పొరపాటున ఎవరికైనా అనవసరంగా కష్టం కలిగించి ఆ తరువాత తాము చేసిన తప్పకు బాధపడవలసి రావచ్చు. (49-6)*

తరువాత విచారణ ద్వారా ఆ సందేశము తప్పని నిర్ధారణ అయినది. వీటన్నిటి ద్వారా తెలియజేయ వలసిన విషయం ఏ హదీసుల గురించైతే బహు దైవారాధకులు తప్ప గా అర్థం చేసుకున్నారో పైన వివరంచ బడినది దాని యొక్క సరియైన అర్థం అని గ్రహించ వలెను.

## (ఇస్తిగాస గురించి) సహాయము కొరకు అర్థించుట

బహు దైవారాధకులు ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఈ హదీసు అనుమానంలో పడ వేసింది , ప్రళయ దినం రోజు ప్రజలందరూ ఆదం అలైహిస్సలాం వద్దకు వెళ్ళి సహాయము చేయమని కోరుతారు మరియు నూహ్ అలైహిస్సలాం వద్దకు మరల ఇబ్రాహీం అలైహిస్సలాం వద్దకు మరల మూసా అలైహిస్సలాం వద్దకు మరల ఈసా అలైహిస్సలాం వద్దకు వెళ్ళి సహాయము చేయమని కోరు తారు అందరూ సహాయము చేయలేమంటారు . చివరికి ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళి సహాయము చేయమని కోరుతారు గదా మరి ఇస్తగాసా షిర్క్ ఎట్లా అగును.

దానికి జవాబు జీవించి వున్న వారిలో సహాయము చేయగలగిన వారిని సహాయము కోరుటలో తప్పులేదు . మూసా అలైహిస్సలాం విషయంలో అల్లాహ్ ఈ విధముగా సంబోధించెను.

فَاسْتَغَاثَهُ الَّذِي مِنْ شِيعَتِهِ عَلَى الَّذِي مِنْ عَدُوِّهِ

*మూసా సంతతి వారిలోని అతను మూసా విరోధులలోని వానికి వ్యతిరేకంగా మూసాతో సహాయము కోరెను. (28 -15)*

అంతే గాక వేరే సమయములలో , యుద్ధములలో ఒకరు వేరే స్థోమత కలిగి ఉన్న వారి సహాయం అర్ధిస్తారు , మేము ఇటువంటి ఇస్తెగాసా ని కాదనుట లేదు. కాని ఎవరైతే పుణ్య పురుషుల సమాధుల వద్దకు వెళ్ళి అర్థించుట మరియు ఒక్క అల్లాహ్ ఆధీనంలో నే ఉన్న వాటికొరకు కూడా వేరే వారిని అర్థించుట ధర్మ సమ్మతం కాదు .

పైన వివరించిన హదీసు ప్రకారం ప్రళయ దినం రోజు ప్రజలు ప్రవక్తల వద్దకు వెళ్ళి వారిని అల్లాహ్ కు తమ లెక్కలను తొందరగా విచారించ వలసినదిగా ప్రార్థించమని కోరుతారు ఆ ప్రళయదిన కష్టాల నుండి తొందరగా విముక్తి పొందాలని .

ఆ విధముగా సహాయము కోరుట ఇహ లోకములో కూడా సరియైనదే మరియు పరలోకములో కూడా సరియైనదే , ఎవరైనా జీవించి వున్న పుణ్య పురుషుల వద్దకు వెళ్ళి వారిని తమ కొరకు దుఆ చేయమని కోర వచ్చును ఏ విధము గా అయితే ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం కాలం సహాబాలు ఆయన వద్దకు వచ్చి ఆయనతో దుఆ చేయమని కోరే వారు కాని ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి

వసల్లం మరణించిన తర్వాత సహాబాలు ఎవ్వరూ ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం సమాధి వద్దకు వెళ్ళి దుఆ చేయమని ఆయనను అర్థించనే లేదు . అంతే గాక సలఫ్ సాలె హీన్ (సహబాలు మరియు తాబఈన్) ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం యొక్క సమాధి వద్ద అల్లాహ్ ను అర్థించుటను కూడా నివారించెడి వారు. దీనితో బ్రతికి లేని వారిని అర్థించుట నిరాధారము అని స్పష్ట మౌతుంది .

ఇబ్రాహీం అలైహిస్సలాంని మంటలో వేస్తునప్పుడు జిబ్రయీల్ అలైహిస్సలాం వచ్చి సహాయము కావాలా అని అడుగు తే ఇబ్రాహీం అలైహిస్సలాం అవసరం లేదంటారు దీని ఆధారంతో బహుదైవారాధకులు ఒక వేళ ఇస్తెగాస షిర్క్ అయిఉంటే జిబ్రయీల్ అలైహిస్సలాం ఇబ్రాహీం అలైహిస్సలాంని సహాయము కావాలా అని అడిగే వారే కాదు అంటారు.ఇది కూడా పై ఉదాహరణ లాంటిదే

జిబ్రయీల్ అలైహిస్సలాం తను సహాయము చేయగలిగిన దాని గురించే ఇబ్రాహీం అలైహిస్సలాంకు తెలిపారు . అల్లాహ్ జిబ్రయీల్ అలైహిస్సలాం గురించి ఖుర ఆన్ లో

*(అమితమైన బలం గలవాడు )* شد يد القوى (షదీద్ అల్ ఖువ్వ )

అని పేర్కొనెను. అందుచే అల్లాహ్ జిబ్రయీల్ అలైహిస్సలాంని ఆ అగ్నిని మరియు దాని పరిసర ప్రాంతములను తీసి ఉత్తరంలో గాని దక్షిణంలో గాని విసిరి వేయమని లేదా ఇబ్రాహీం అలైహిస్సలాం ని వేరే చోటకు చేర్చ మని లేదా ఇబ్రాహీం అలైహిస్సలాం ని ఆకాశం పైకి తీసుకొని రమ్మని ఆజ్ఞాపిస్తే అల్లాహ్ జిబ్రయీల్ అలైహిస్సలాం కు దానిని నెరవేర్చే శక్తి కూడా ఇచ్చే వాడు. ఏ విధముగా అయితే ఒక ధనవంతుడు బీదవానిని చూచి సహాయము చేయ దలిస్తే ఆ బీద వాడు అల్లాహ్ యే తన పై కరుణించే వరకు సహనము వహిస్తాను (ఎవరి దయాదాక్షిణ్యాలు లేకుండా ) అనుకొని ఆ సహాయాన్ని తిరస్కరించ వచ్చు . ఇచ్చట కూడా ధనవంతుడు సహాయము చేయ గల స్థోమత కలిగి ఉన్నాడు .

## కార్య పరంగా తౌహీద్ కు కట్టుబడి ఉండుట ( ఏకైక దైవారాధనకే కట్టుబడి జీవించుట )

ఈపుస్తకము చివరి లో ఒక ముఖ్యమైన విషయం గురించి తెలుప బడుతుంది . నిశ్చయముగా తౌహీద్ అనేది మనసు , పలుకు మరియు అమలు మూడింటికి

ఒకే సమయంలో సంబంధము కలిగి ఉంది . వీటిలో ఏ ఒక్క విషయం లో అయినా తౌహీద్ లో పిస్తే ఇక అతను ముస్లిం కాజాలడు . ఎవరికైనా తౌహీద్ తెలిసి కూడా అమలు చేయకపోతే అతడు ఫిర్ఔన్ మరియు ఇబ్లీస్ లాంటి గర్విష్టి అవిశ్వాసి .

ఈ విషయంలో చాలా మంది తౌహీద్ తెలుసుకొని కూడా అమలు చేయరు మరియు అంటారు మా ప్రాంతంలో వారికి వ్యతిరేకంగా పోయి మేము జీవితం గడప లేము అంటారు. ఈవిధముగా నే అవిశ్వాసుల నాయకులు, రాజులు కూడా సాకులు చూపి పెడ ద్రోవలో పడి ఉండిరి.

అల్లాహ్ ఈవిధముగా సంబోధించెను

اشْتَرَوْا بِآيَاتِ اللهِ ثَمَنًا قَلِيلًا

*వారు అల్లాహ్ సూక్తులను కొద్దిపాటి ధరకు విక్రయించిరి ( 9 – 9 )*

يَعْرِفُونَهُ كَمَا يَعْرِفُونَ أَبْنَاءَهُمْ

*వారు ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం ను తమ కుమారులను గుర్తించి నట్లు గుర్తించారు (2-146)*

గాని ఎవరైనా తౌహీద్ తెలుసు కోకుండా లేదా విశ్వసించకుండా పైకి అమలు చేస్తే అతడు కపటుడు ,కపటుడు అవిశ్వాసి కంటే నీచుడు .

అల్లాహ్ ఈవిధముగా సంబోధించెను

إِنَّ الْمُنَافِقِينَ فِي الدَّرْكِ الأَسْفَلِ مِنَ النَّارِ

*నిశ్చయముగా కపటులు నరకంలో అట్టడుగున ఉంటారు (4- 145 )*

ఇది చాలా ముఖ్యమైన విషయం చాలా మంది వాస్తవాన్ని గ్రహించి కూడా ప్రపంచ లబ్ది కొరకు దాని పై అమలు చేయరు . ఒక వేళ వారిని ఏక దైవారాధన గురించి ప్రశ్నిస్తే వారి వద్ద దాని జవాబు దొరకదు.

ఈ విషయంలో రెండు వాక్యములు మీరు గుర్తుంచు కోవలెను. మొదటి వాక్యము

لَا تَعْتَذِرُوا قَدْ كَفَرْتُمْ بَعْدَ إِيمَانِكُمْ

*సాకులు చూపకండి, మీరు విశ్వసించి, విశ్వాసాన్ని ప్రకటించి అవిశ్వాసానికి పాల్పడ్డారు (9 – 66 )*

ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లంతో పాటు రోము నగరము పై దండయాత్ర చేస్తున్న వారిలో కొందరు వేళాకోళంగా ఒక అవిశ్వాసపు పలుకును పలికారు , అందుకే ఈ వాక్యము అవతరింప బడెను. మరి ఆలోచించండి వేరేవారిని

సంతోష పెట్టుట కొరకు లేదా ధనము పోగలదని లేదా తన హోదా కొరకు అవిశ్వాసపు పలుకులు పలుకుట లేక అవిశ్వాసపు పనులు చేయుట ఎంత ఘోరమో .

రెండవ వాక్యము

مَنْ كَفَرَ بِاللهِ مِنْ بَعْدِ إِيمَانِهِ إِلَّا مَنْ أُكْرِهَ وَقَلْبُهُ مُطْمَئِنٌّ بِالإِيمَانِ *( 16 – 106 )*

*ఎవరైతే విశ్వసించిన తర్వాత అల్లాహ్ తో అవిశ్వాసానికి పాల్పడ్డారో , కాని తన మనసు విశ్వాసములో పటిష్టము గా ఉన్న వారు బలవంతం చేయబడితే తప్ప*

ఈ వాక్యములో అల్లాహ్ బలవంతంగా అవిశ్వాసానికి గురి అయిన వారు మాత్రమే క్షమింపబడ గలరని పేర్కొనెను , మిగిలిన వారంతా అవిశ్వాసులగుదురు వారు భయానికి పలికినా లేక తమ ఇంటి వారిని సంతోషపెట్టడానికి పలికినా లేక వేళాకోళానికి పలికినా లేక ధనార్జనకు పలికినా సరే దాని ఆధారము పై వాక్యమే అల్లాహ్ ఒక్క బలవంతం చేయబడిన వ్యక్తిని మాత్రమే అవిశ్వాసి కాజాలడనెను .

ఎందు కనగా ఎవరినైనా అతని అమలుకై లేక పలుకులపై బలవంతం చేయగలరు కాని మనస్సు పై ఎవ్వరూ బలవంతం చేయలేరు .

దానికి కారణం తెలుపుతూ అల్లాహ్ ఖుర్ ఆన్ లో ఈ విధముగా సంబోధించెను

ذَلِكَ بِأَنَّهُمُ اسْتَحَبُّوا الحَيَاةَ الدُّنْيَا عَلَى الأَخِرَةِ

*వారు పర లోకం కంటే ఇహ లోకాని కే ఇష్ట పడ్డ కారణంగా (16-107)*

ఈ వాక్యములో అల్లాహ్ అవిశ్వాసానికి కారణం జ్ఞానం లేకగాని లేక నమ్మకంలేక గాని లేక ధర్మం పై విరక్తి కారణంగా గాని అవిశ్వాసం పై వ్యామోహం వలన గాని కాక ఇహలోక జీవితంలోని వ్యామోహాలకు వారు గురి అయి , ఇహ లోక జీవితాన్ని పరలోక జీవితం పై ప్రాధాన్యతనిచ్చారు అని స్పష్టపరచెను .

సకల జ్ఞానము గల వాడు ఒక్క అల్లాహ్ మాత్రమే , సకల స్తోత్రములు సకల రాశి సృష్టికర్త అయిన ఒక్క అల్లాహ్ కొరకు మాత్రమే .

ప్రవక్త మొహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం పై మరియు ఆయన సంతతి పై మరియు ఆయన సహచరులందరి పై అల్లాహ్ యొక్క అమితమైన కరుణా కృపాలు కురియుము ! ఆమీన్

ఏకదైవత్వంలో సందేహాలు - సమాధానాలు

<u>విషయ సూచిక</u>


| క్ర.సం | విషయం | పుట సం. |
|---|---|---|
| 1 | ప్రవక్తలను పంపుటకు అసలు కారణం | 2 |
| 2. | అల్లాహ్ యే దేవుడని సృష్టికర్త అని బహుదైవారాధకులుకూడా నమ్మేడి వారు | 2 |
| 3. | కలిమ తౌహీద్ అర్ధం | 4 |
| 4. | తౌహీద్ వలన లాభములు | 5 |
| 5. | అల్లాహ్ యొక్క కరుణా మరియు దయ పొందే సౌభాగ్యం | 5 |
| 6. | అల్లాహ్ యెడల భయ భక్తులు కలిగి ఉండుట | 6 |
| 7. | ప్రవక్తల శత్రువులు | 6 |
| 8. | ఇస్లాం యొక్క జ్ఞానము నభ్యసించుట తప్పని సరి | 7 |
| 9. | సందేహాలకు సమాధానములు | 8 |
| 10. | అల్లాహ్ యేతరులను అర్ధించుట అవిశ్వాసము | 11 |
| 11. | యాచించుట కూడా ఆరాధనయే | 12 |
| 12. | ఖుర్బానీ కూడా ఆరాధనయే | 13 |
| 13. | షఫాఅత్ వాస్తవము | 13 |
| 14. | షిఫాఅత్ స్వీకరించే అధికారము ఒక్క అల్లాహ్ కే కలదు | 14 |
| 15. | పుణ్య పురుషుల సహాయము అర్ధించుట బహుదైవారాధనయే | 15 |
| 16. | షిర్క్ యొక్క అర్ధం | 16 |
| 17. | సృష్టి కర్తను నమ్ముట మరయు ఏక దైవారాధనను తిరస్కరించుట | 16 |
| 18. | రెండు కారణములుగా అజ్ఞాన కాలపు బహుదైవారాధన ఇప్పటి బహుదైవారాధన కంటే స్వల్పమైనది.19. మొదటి కారణం | 16 |
| 20. | రెండవ కారణం | 18 |
| 21. | అవిశ్వాసము యొక్క అర్ధం | 18 |
| 22. | చట్టాన్ని వ్యతిరేకించుట వలన ఆసన్నమయ్యే పరిణామములు | 20 |
| 23. | ధర్మ జ్ఞానం నభ్యసించుట తప్పని సరి | 22 |
| 24. | వార్తలను పరిశీలించుట తప్పని సరి | 25 |
| 25. | ఇస్తె గాస గురించి | 26 |
| 26. | కార్య పరంగా తౌహీద్ కు కట్టబడి ఉండుట | 27 |
| 27. | విషయ సూచిక | 30 |